
సృష్టి సమన్వయం- క్రమశిక్షణ
కేకలతూరి క్రిష్ణయ్య



రచయిత కేకలతూరి క్రిష్ణయ్య వారి సతీమణి కె.వి. రత్నమ్మ

రచయిత చిత్తూరు జిల్లాలో పాకాల మండలం, శంఖంపల్లె గ్రామంలో 02.05.1938 వ తేదీన కీర్తిశేషులు నాగమ్మ, పాపయ్య దంపతులకు జన్మించారు. వీరికి రచయిత ఆఖరి ఎనిమిదవ సంతానం. చిన్నతనం నుండి ఎన్నో కష్టనష్టములుకోర్చి వివిధ ప్రాంతాలు తిరిగి హైస్కూలు చదువు 1956లో పూర్తి చేసినారు.

కుటుంబ పరిస్థితుల ప్రభావం వలన 1956 నుండి జీవితం మనుగడకు పోరాటం ఆరంభించి ప్రభుత్వ ఉద్యోగాలు అందుబాటులో ఉన్నా రుచించక హైదరాబాదులో ప్రైవేటు ఇంజనీరింగ్ నిర్మాణ పనులే చేయు కంపెనీలో ఉద్యోగంలో చేరారు. సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ నిర్మాణ పనులలో నిర్విరామ కృషితో, జ్ఞానభివృద్ధిగాంచుతూ, దినదినాభివృద్ధి చెందుతూ ఇంజనీర్ స్థాయికి ఎదిగారు. దేశవిదేశాలలో 50 సంవత్సరములకు పైగా ఎన్నో ప్రాజెక్టులు పూర్తి చేశారు.

అదియును కాక ఉద్యోగంరిత్యా, విహారాయాత్ర రీత్యా దుబాయి, నేపాలు, శ్రీలంక, సింగపూరు, మలేషియా మరియు యూరప్ దేశాలు సందర్శించారు. చిన్నప్పటి నుండి క్రీడానుభవము మెండుగా ఉంది. ఈ విజ్ఞానానికి తన అనుభవరంగం మేళవించి అక్షరరూపం దాల్చితే సమాజానికి ఉపయోగపడుతుందని రచనా వ్యాసంగం ఆరంభించారు. ఇది దైవప్రేరణగా భావించి ఈ క్రింది రచనలు చేశారు.

1. దేశవిదేశీయాత్ర విశేషాలు, 2. భారతీయ యోగ సమ్మేళనం
3. సత్సంగ సంకలనము, 4. విశ్వవిఖ్యాత బలాఢ్యులు (తెలుగు, ఇంగ్లీషు)
5. సృష్టిసమన్వయం–క్రమశిక్షణ

హిందూ సంస్కృతికి ఆధారమైన వేదవిజ్ఞానం,
దేశవిదేశీ ప్రముఖుల విశ్లేషణతో వ్యక్తి వికాసమునకు తోడ్పడు

# సృష్టి సమన్వయం - క్రమశిక్షణ

సేకరణ - సాంకేతిక విశ్లేషణ
**కేకలతూరి క్రిష్ణయ్య**

- చిరునామా -
ఇ.నెం. 8-3-678/46, ప్రగతినగర్,
యూసుఫ్‌గూడ, హైదరాబాద్ - 500 045.
ఫోన్ నెం. 040-23747172, సెల్ : 93940 33678

# SHRUSTI SAMANVAYAM - KRAMASHIKSHANA

*by*

**Kekalathuri Krishnaiah**

Tel: 040-2374 7172, Fax: 040-2374 5277   Cell: 93940 33678

*Author's* Fifth Book

First Edition : August, 2010

Pages : 288

Copies : 1000

Price : Rs. 120/-

DTP : **Sri A. Venkata Subbaiah**
Cell: 98496 92028

Cover Design : Sri M.D. Pardha Saradhi Reddy
**LORDLY DIGITAL**
Cell: 98485 16896

Printed at : **ACCURATE PRINTERS**
Himayatnagar, Hyderabad-29.
Tel: 040-27608463

***Copies Available :***
Visalandhra Publishing House
and Visalandhra branches in A.P.
Also leading book shops in Hyderabad

## COPY RIGHTS :

All rights reserved. No part of this publication may be reproduced, stored, in any electronic or mechanical form including photo copy, recording or otherwise, with out prior written permission of the writer.

# ప్రార్థనా శ్లోకములు

**శ్రీ గణేశ ప్రార్థన :** తుండము నేకదంతమును దోరపు బొజ్జయు వామహస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జు రూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీ తనయ యోయి గణాధిప! నీకు మ్రొక్కెదన్॥

**సరస్వతి ప్రార్థన:** యాకుందేందు తుషార హార ధవళా యా శుభ్ర వస్త్రాన్వితా
యా వీణా వరదండితమండితకరా యా శ్వేత పద్మాసనా
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభిః దేవైస్సదా పూజితా
సామాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేష జాడ్యాపహా

**గురుధ్యానమ్ :** గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః
అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
తత్పదం దర్శితం యేన, తస్మై శ్రీ గురవే నమః
బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
ద్వందాతీతం గగన సదృశం తత్వమశ్యాది లక్ష్యం
ఏకం నిత్యం విమల మచలం సర్వధీ సాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి

**వైదిక ప్రార్థన :** ఓం అసతోమా సద్గమయ
ఓం తమసోమా జ్యోతిర్గమయ - మృత్యోర్మా అమృతం గమయ

సర్వేషాం స్వస్తిర్భవతు - సర్వేషాం శాంతిర్భవతు
సర్వేషాం శాంతిర్భవతు - సర్వేషాం మంగళం భవతు
సర్వేషాం పూర్ణం భవతు - లోకాః సమస్తా సుఖినోభవంతు
సర్వే భవంతు సుఖినః సర్వే సంతు నిరామయాః
సర్వేభద్రాణి సుఖినః సర్వే సంతు నిరామయాః
సర్వే భద్రాణి పశ్యంతు మా కిశ్చిత్ దుఃఖ భాగ్భవేత్ ॥

॥ ఓం శాంతి శాంతి శాంతిః ॥

# అంకితం

 

నా బాల్యం నుండి ప్రేమ, ఆప్యాయతలతో, ముద్దూ మురిపాలతో అలరించి నాజీవిత సంతోషాలకు, అభివృద్ధికి తోడ్పడిన స్వర్గస్తులైన మా అన్న కేకలతూరి మునిరత్నంగారికి, మా కనిష్ట సోదరి బూనపల్లి పద్మావతమ్మకు కృతజ్ఞతాభిమానాలతో, అంజలి గటిస్తూ ఈ పుస్తకం వారిక అంకితం.

భవదీయుడు

**కేకలతూరి కృష్ణయ్య**

# ముందుమాట

ఏడాదిన్నర క్రితం నేను రచించిన పుస్తకముల ఆవిష్కరణ తరువాత ఒకసారి నేను, యువకళావాహిని అధ్యక్షులు శ్రీ వై.కె. నాగేశ్వరరావుగారు ఒకచోట కలిశాము. అప్పుడు వారు "క్రమశిక్షణ మీద ఒక పుస్తకం వ్రాయండి. ఇంతవరకు ఎవ్వరు వ్రాయలేదు" అని నాతో అన్నారు. క్రమశిక్షణమీద ఎంత వ్రాయగలం? వ్రాస్తే 5 లేక 10 పేజీలు వ్రాయవచ్చును. అంతకన్నా ఎక్కువ ఏమి వ్రాయగలం? అని నేను నాగేశ్వరరావుగారితో అన్నాను. ఆయన నాతో ఏమి వాదించకుండా "మీరు ప్రయత్నించండి, తప్పకుండా వ్రాయగలరు" అని వెళ్లిపోయారు.

శ్రీ నాగేశ్వరరావుగారికి నామీద ఉన్న నమ్మకం, నన్ను ప్రోత్సహించిన తీరు నా మనస్సులో పాతుకుపోయినాయి. అప్పటికే "విశ్వవిఖ్యాత బలాఢ్యులు" అనే పుస్తకం వ్రాస్తున్నాను. అయినా కూడా ఎప్పుడు ఖాళీ దొరికినా, రాత్రులు మెళకువ వచ్చినా, పుస్తకాల షాపు కెళ్లినా క్రమశిక్షణ పుస్తక రచన ఎట్లుండాలి? అనే ఆలోచన మనస్సులో మెదలుతూ ఉండేది. ఏయే అంశాలు వ్రాయాలి? పెద్ద, చిన్న అందరికి ఉపయోగపడాలి అని అన్పించేది.

తర్వాత ఒక నిర్ణయానికి వచ్చాను. విశ్వంలోని నక్షత్ర మండలం, సౌరకుటుంబం, సృష్టి, లయలు, సృష్టిలోని జీవరాశులు, దృశ్యాదృశ్య శక్తులన్నీ కూడా క్రమశిక్షణతో కూడిన సమన్వయంతోనే కదా నడుస్తున్నవి అని అర్థమైనది. ఈ సృష్టి రహస్యాలు, విశ్వాంతరాళ వివరాలు, మానవజీవన శైలి మన వేదాలలో, పురాణాలలో, భారతం, రామాయణాలలో, మనుధర్మశాస్త్రంలో ఇతర గ్రంథాలలో ఉన్నవి గదా! అనే ధైర్యం వచ్చింది.

అదియునుగాక త్రేతాయుగం, ద్వాపరయుగం ఎంతో అభివృద్ధి చెందిన నాగరికతకు, ధర్మరక్షణకు నిలయంగా గడిచినాయి. ఈ కలియుగారంభం 5000 సంవత్సరముల ముందు భూమండలాన్ని పరిపాలించిన ఆర్యులు ఏర్పరచిన నిబద్ధత, క్రమశిక్షణ, హిందూ సంస్కృతి, నాగరికతలు కూడా అందరూ నేర్చుకొని అనుసరించవలసినవే. పైవన్నీ స్ఫురణకు వచ్చి క్రమశిక్షణ గురించి మంచి పుస్తకం వ్రాయవచ్చుననే నమ్మకం ఏర్పడింది.

సృష్టిలో మూలపురుషులైన మన ఋషులు వేదాలను, ఇతర స్మృతులను రచించి సామాన్య మానవుడినుండి, భూపాలుల వరకు ధర్మరక్షకులుగాఉండి అనుసరించేట్లు

చేసినారు. మరియు సృష్టిలోని చరాచర జీవులకు జీవనమార్గములు నిర్దేశించారు. సృష్టిలోని ప్రతి వస్తువు గుణాలు, ఉపయోగాలు వివరించారు. వాటిలోని అంతర్గతశక్తి, ఉపయోగించే మార్గాలు తెలుపుతూ చాలా శాస్త్రీయ (సైన్సు) గ్రంథాలు వ్రాశారు. ప్రాచీన కాలంలో వీటి ఆధారంగానే అప్పటి నిర్మాణాలు, ఆయుధాలు, ఇతర సాధనాలు తయారయ్యాయి. ఆ అద్భుత నిర్మాణ రహస్యాలు ఇప్పటికీ అర్థంకానివి ఎన్నో ఉన్నాయి.

మన భారతదేశ ప్రతిభను తెలిపే సంఘటనలు ఎన్నో వున్నాయి. గురుత్వాకర్షణ శక్తి గురించి, భూమి గోళాకారంగా వుండి తిరుగుతున్నట్లు కనుగొన్న ఐన్‌స్టీన్, గెలీలియో 450 సంవత్సరములలోపు వారే. కాని వెయ్యి సంవత్సరముల క్రితమే మనదేశ శాస్త్రవేత్తలు గురుత్వాకర్షణ శక్తి గురించి, సౌరకుటుంబం గురించి తెలుసుకొని గ్రంథాలు వ్రాశారు. భారీ టెలిస్కోపులు ఏమీ లేని రోజుల్లోనే విశ్వం, సౌరకుటుంబంలోని అన్ని గ్రహములు గోళా(వృత్తం) కారముగా వున్నవని గుర్తించారు. గ్రహాలన్నీ తమచుట్టూ తాము తిరుగుతూ, సూర్యునిచుట్టూ తిరుగుచున్నవని తెలుసుకున్నారు. వృత్తమును 360 డిగ్రీలుగా నిర్ధారించి, అన్ని గ్రహాల ప్రతిచలనాలను గురించి గుర్తించి గ్రంథస్థం చేశారు. ఆ వివరాలతోనే కాలాన్ని లెక్కించే పంచాంగం, జ్యోతిశ్శాస్త్రం వెలుగొందాయి.

పై విషయాలను బట్టి సృష్టి అంతా ఒక నిబద్ధత, సమన్వయంతో కూడిన క్రమశిక్షణతో నడుస్తున్నది. కాబట్టి ఈ వివరాలను తెలుపుతూ మన భారతదేశ ప్రతిభ గుర్తించేట్లు చేస్తూ, మానవ మనుగడకు మంచి మార్గాలను చూపుతూ, మానవతా విలువలు పెరిగేటట్లు, శాస్త్రోక్త విలువలు తెలుపుతూ, వాటికి తగిన గ్రంథస్తమైన యథార్థ సంఘటనలు తెలుపుతూ విషయాలను కూర్చి వ్రాస్తే మంచి "క్రమశిక్షణ" గురించి గ్రంథం తయారవుతుందని నమ్మి మొదలు పెట్టాను. దైవసహాయంతో నా ఊహలకు తగినట్లుగా చాలావరకు విషయసేకరణ జరిగిందని నమ్ముచున్నాను.

ఇందులో వేదములు, పురాణములు, ఉపనిషత్తులు, మనుధర్మశాస్త్రం గురించి కొన్ని ముఖ్యమైన వివరములు, విశ్వాంతరాళం, సౌరకుటుంబం, వాటి సమన్వయం, విశ్వంలోని అయస్కాంత క్షేత్రం, సృష్టిలోని ముఖ్యశక్తులు, ప్రాణశక్తి వివరం, మానవునిలోని అంతర్గత శక్తి, దానిని బయటికి తెచ్చే మార్గాలు, అనుసరించాల్సిన పద్ధతులు తెలుపబడినవి. వీటిని చరిత్ర ఆధారమున్న కొన్ని ముఖ్య సంఘటనలు తెలుపబడినవి. మానవజన్మ, పిల్లల

గ్రాహకశక్తి, పిల్లలు, టీనేజ్‌వారి పెంపకంలో జాగ్రత్తలు, పునర్జన్మలు గురించి వివరించబడినవి. క్రమశిక్షణ, మానవతా విలువలలో భాగంగా అరిషడ్వర్గాలు, సత్యం, ధర్మం, త్రిగుణాలు, ఆరోగ్యం, ఆచారాలు, మానవజీవితం, సహనం, కాలం, హిందూ వివాహసంస్కృతి మరియు చాలా విలువైన విషయాలు, యదార్థ సంఘటనలతో తెలుపబడినవి.

మనకున్న శాస్త్ర విజ్ఞానమంతా సంస్కృతములో ఉండుట, దేశాన్ని విదేశీయుల ఆక్రమణ తరువాత, వాటి ప్రాముఖ్యత తగ్గడం, కొంతమంది పండితులకే ఆ వేదవిద్య పరిమితం కావడంవల్ల మరుగున పడిపోయినవి. ఆంగ్లేయుల పరిపాలనలోనే కొంతమంది విదేశీయులు సంస్కృతం నేర్చుకొని, మన ప్రాచీన గ్రంథాలు చదివి, వాటిలోని గొప్పతనాన్ని బహిర్గతం చేశారు. అన్ని వివరాలు పొందుపరిచాను. అణువు, అణు ఆయుధాల గురించి కూడా మన వేదాల్లో వివరించబడింది.

ఈ పుస్తకం చదివి సత్యాసత్యాలు, మానవ విలువలు, హిందూసంస్కృతి తెలుసుకొని క్రమశిక్షణతో అభ్యుదయ పథంలో నడిచేటట్లు అందరినీ దేవుడు ఆశీర్వదించాలని ప్రార్థించుచున్నాను.

*రచయిత*

**కేకలతూరి క్రిష్ణయ్య**

# అభిప్రాయం



**ఎం. రాంబాబు,** ఐ.ఎ.ఎస్. (రిటైర్డ్)
ఎస్.ఎస్. ప్రేమ్ కుటీర్,
శ్రీనగర్‌కాలనీ,
హైదరాబాద్

ఈ పుస్తక ముఖచిత్రం చూసి ఏదో వేదకాలంనాటి పురాతన ఖగోళశాస్త్ర విజ్ఞానానికి సంబంధించినదని భావించటం పొరపాటు. సృష్టియెడల అవగాహన, దైనందిన జీవితంలో మనం ఆచరించవలసిన ఉత్కృష్టమైన జీవన విధానం, పాటించవలసిన క్రమశిక్షణ, చేయవలసిన సత్కర్మల గురించి గ్రంథకర్త క్లుప్తంగా వివరించారు.

కోటానుకోట్ల సంవత్సరాలుగా సౌరకుటుంబంలోని గ్రహచలనం నిర్దిష్ట కక్ష్యలో జరుగుచున్నట్లే, ఆహార విహారాలలో క్రమశిక్షణ, మానవతా విలువలు, సత్సంకల్పం, నిర్మల మనస్సు కలిగిన మానవుని జీవితం కూడ ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా, సుఖశాంతులతో లక్ష్యంవైపు సాగుతుందనే సముచిత ఉపమానంతో యీ గ్రంథరచన జరిగింది.

ప్రాచీనకాలంనుండి మనకు ప్రాప్తించిన విజ్ఞానసంపద, సామాజిక విలువలు మొదలు పునర్జన్మవరకు అనేక విషయాలను, యదార్థ సంఘటనలతో ఉదహరిస్తూ, గ్రంతకర్త, అవిశ్రాంత శ్రమతో యీ గ్రంథాన్ని రూపుదిద్దారు.

క్రమశిక్షణ కేవలం శారీరక నియమనిబద్ధలకే పరిమితం కాకుండా, పరిపూర్ణ వ్యక్తి వికాసానికి దోహదపడే ఆలోచనాసరళి, కుటుంబ బాధ్యత, సామాజిక స్పృహ, ఆచరణ యోగ్యమైన ఆదర్శ వ్యవహారశైలి, పెద్దలయందు వినయం, సమయపాలన, ఆధ్యాత్మికత, మొదలయిన విషయాల ప్రాధాన్యతను సమాజంలో మన నడవడి ఎలా వుండాలి అనే ప్రశ్నకు వివిధ కోణాలలో సమగ్రమైన సమాధానాలను యీ గ్రంథంలో సులభశైలిలో వివరించిన గ్రంథకర్త శ్రీ కేకలతూరి క్రిష్ణయ్యగారు ఎంతో అభినందనీయులు.

సందేశాత్మకమైన యీ గ్రంథాన్ని అందరూ ప్రత్యేకంగా యువత చదివి ఆ స్ఫూర్తితో తమ జీవనశైలిలో తగు మార్పులు అమలుచేసి, ఎనలేని మేలు పొందుతారని ఆశిస్తున్నాను.

**- మోటూరి రాంబాబు**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=188**